సూర్య – నేటి దినపత్రిక – www.suryaa.com – 17వ వసంతం

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,27 జూలై 2024 1

## నరసాపురం - మచిలీపట్నంకు రైల్వే లైన్ కోరిన డా.చినమిల్లి

- ప్రాథమిక సర్వే చేయవలిసిందిగా ఆదేశాలిచ్చిన రైల్వే శాఖ



**నరసాపురం,మేజర్ న్యూస్:** శ్రీ వై.ఎన్. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, జనసేన సీనియర్ నాయకులు డా.చినమిల్లి సత్యనారాయణ రావు కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల సహాయ మంత్రిభూపతిరాజు శ్రీనివాస వర్మని ఈ నెల 1న మర్యాద పూర్వకంగా కలసి నరసాపురం నుండి మచిలీపట్నం కు రైల్వేలైన్ నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రైల్వే నిబంధనల మేరకు ప్రాథమిక సర్వే నిర్వహించి సెంట్రల్ రైల్వేస్ నుంచి అనుమతులు వచ్చేవిధంగా కృషిచేస్తానని భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో బాగంగా నరసాపురం నుండి మచిలీపట్నంకు రైల్వే లైన్ నిర్మాణాన్నికి ప్రాథమిక సర్వే చేయవలిసినదిగా కేంద్ర రైల్వే మంత్రి అంగీకరించారు. ఈ సందర్భాంగా సానుకూల నిర్ణయం తీసుకొన్నందుకు గాను దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడికి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రిభూపతిరాజు శ్రీనివాస వర్మకి,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కి, నర్సాపురం ఏం.ఎల్.ఏ.బొమ్మిడి నాయకర్‌కి నర్సాపురం పుర ప్రజల తరుపున డా.చినమిల్లి సత్యనారాయణ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు వరద పీడిత మండలాల్లో మంత్రుల పర్యటన

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు, సమాచార పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, వ్యవసాయ శాఖమంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఈనెల 27వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు కుక్కునూరు,వేలేరుపాడు మండలా ల్లో పర్యటించనున్నారు.

దాచారం, కన్నయ్యగుట్ట, తిరుమలంపాలెం, తదితర గ్రామాలలోని వరద బాధితులనుపరామర్శిస్తారు.అనంతరం అధికారు లతో సమీక్షస్తారు. అనంతరం పశ్చిమగోదావరి బయలుదేరి వెళతారు.

# వరద సహాయంలో ఫిర్యాదులొస్తే చర్యలు





- వేలేరుపాడు,కుక్కునూరు మండలాల్లో పర్యటన
- వీడియో కాల్ ద్వారా తూర్పుమెట్ట గ్రామ ప్రజలతో మాట్లాడిన కలెక్టర్,జెసి
- ఏలూరు జిల్లాకు రూ.5 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**వేలేరుపాడు,మేజర్ న్యూస్:** వరద బాధితులకు సహాయక కార్యక్రమాలు సక్రమంగా చేయాలనీ, ప్రజల నుండి ఫిర్యాదులొస్తే సంబంధిత సిబ్బంది చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో అమలు జరుగుతున్న వరద సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు.

తిరుమలాపాలెంనకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి బోట్ ద్వారావెళ్లిఅక్కడప్రజలసమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వరదముంపు ప్రమాదంఉన్నగ్రామాలప్రజలు తప్పనిసరిగా సహాయక కేంద్రాలకుతరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఏలూరు జిల్లాలో వరద సహాయక కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ప్రతీ బాధిత కుటుంబానికి 5 కిలోల బియ్యం, కందిపప్పు, వంటనూనె, 5 రకాల కాయగూరలు అందించాలన్నారు. వరద పరిస్థితి తగ్గే వరకు బాధితులకు సహాయ కార్యక్రమాలు అమలు జరగాల్సిందేనన్నారు. ఈసందర్భంగా సుద్దిగొంపు నుండి వరద కారణంగా రహదారి మార్గం ద్వారా వెళ్లేందుకు వీలులేని తూర్పుమెట్ట గ్రామ ప్రజలతో వీడియో కాల్ ద్వారా కలెక్టర్ పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా గ్రామస్తులు అధికారులు తమకు అందించిన నిత్యావసర సరుకులు ఐపోయాయ యని,మరల నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ తూర్పుమెట్ట గ్రామ ప్రజలకు వెంటనే 5కిలోల బియ్యం, కందిపప్పు,వంటనూనె,5 రకాల కాయగూరలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, పిల్లలకు పాలు అందించాలన్నారు. ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకుటార్పాలిన్లు అందించాలన్నారు. అనంతరం సుద్దిగొంపు, కన్నయ్యగుట్ట,దాచారం, తదితర గ్రామాలలో పర్యటించి అక్కడ ప్రజలసమస్యలను అడిగితెలుసుకున్నారు.ఈ పర్యటన లోఆర్డీఓ కె.అద్దయ్య ,తహసీల్దార్ చిన్నారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రూ.21 లక్షల విలువైన 151 సెల్ ఫోన్‌లు స్వాధీనం





- 12 విడతల్లో మొత్తంల రూ.3 కోట్ల11లక్షల విలువైన 1606 రికవరీ
- జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2024 ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలలలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారికి కొరకు ప్రత్యేకముగా టోల్ ఫ్రీ నెంబర్ 9550351100 ను ప్రజలకు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై సి.సి.యస్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్, సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. 12వ ధపాలో భాగంగా ఇప్పటి వరకు 151 మొబైల్ ఫోన్ల రికవరీ చేశారు. వాటి విలువ రూ.21 లక్షల,14 వేలు అని ఎస్పి వివరించారు.ఏలూరు,పశ్చిమగోదావరి,ఎన్టీఆర్ జిల్లా,అంబేద్కర్ కోనసీమ, కృష్ణా,విశాఖపట్నం,తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖ, తెలంగాణ తదితరప్రదేశాల నుండి స్వాధీనంచేసుకున్న151మొబైల్‌ఫోన్ల విలువ సుమారు రూ.21లక్షల 14వేలు అని వివరించారు.

- **ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న వివరాలు** -మొదటి ధపా నుండి 11వ ధపా వరకు పోయిన సెల్ ఫోన్లు 1455 రికవరీ చేసినట్లు వాటి విలువ సుమారు రూ.2,90,69,684 అని ఎస్పి వెల్లడించారు. జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్: 9550351100 ను ప్రజలకు అందుబాటు లోనికి తెచ్చి నప్పటినుండి ఇప్పటి వరకు మొత్తం 12 సార్లకు అందిన 3,358 పోయిన సెల్ ఫోన్‌ల ఫిర్యాదుల మేరకు 1606 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు,వాటి విలువ రూ.3,11,83,684 రికవరీ శాతం 48 అని ఎస్పి తెలిపారు.
- **నివారణ చర్యలు** -సెల్ఫోన్లో గోప్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బ్యాకప్ చేసుకోవాలని,యాప్లకు బలమైన పాస్వర్డ్ రక్షణ, ఫోన్‌ప్రత్యేక ఐడి నంబర్ను జాగ్రత్త పెట్టడం,ఫైండ్ మై డివైస్ ఆప్షన్ పెట్టడం,మీ ఫోటోలు,వీడియోలనుబ్యాకప్‌చేయడం,వంటివిఅలవాటు చేసుకోవాలన్నారు. ఐఎంయిఐ ఆధారిత సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు, ఐప్యాడ్, టాబ్లెట్లు మొదలైనవాటిని సరైన బిల్లు,డాక్యు మెంట్స్,ఐడి రుజువు మొదలైనవి లేకుండా అనుమతించకూడదని అన్ని మొబైల్ దుకాణాలు, మరమ్మతు దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్టు ఎస్పి శివ కిషోర్ తెలిపారు.

## చట్టాలపై బాలికలకు అవగాహన ఉండాలి

- సిఐ క్రాంతి కుమార్,ఎస్ఐ డి.దుర్గా మహేశ్వరరావు



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** బాలికలు పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జీలుగుమిల్లి సిఐ టి .క్రాంతి కుమార్ తెలిపారు.టినరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలపై లైంగిక నిరోధక (పోక్సో) చట్టాలు,నేరాలపై విద్యార్థులకు బాలికలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికలు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులనివారించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చట్టాలు అమలుచేస్తుందని అన్నారు. లైంగిక దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. బాలిక లందరూ గుడ్ టచ్,బాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఎస్ఐ డి.దుర్గా మహేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వేదించినా వెంటనేతల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు తెలియజేయాల ని,వేదింపులు ఎక్కువైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి అన్నారు. నేరాలకు పాల్పడి మంచి భవిష్యత్తు పాడుచేసుకోవద్దని హితవు పలికారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బివిఎల్‌స్వామి, ఉపాధ్యాయులు ఆర్‌విజి కృష్ణా రావు,కె.కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## చెడ్డ పేరు తెస్తే సహించను : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే సహించబోనని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత అధికారులతో మాట్లాడి అక్రమాలకు పాల్పడే వారిపైకఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేటటువంటి కార్యక్రమాలు చేసే వారు ఎవ్వరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిదంగా ఇసుక అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారో తెలుసుకుని వెంటనే వారిపైచర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా గురించి ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి,డీపీవోతో మాట్లాడి అటువంటి వారిపై తక్షిణ చర్యలు తీసుకునేలా చూడాలని కోరినట్లు వెల్లడించారు.

# సోషల్ సర్వీస్ సెంటర్‌చే 950 మంది వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ





**వేలేరుపాడు/కుక్కునూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఆర్.సి.యం కతోలిక పీఠంలోని సోషల్ సర్వీస్‌సెంటర్ (ఎస్ఎస్‌సి) ఆధ్వర్యంలో వరద బాధితులకు శుక్రవారంఆహారపొట్లాలు అందజేశారు. బిషప్ జయరావు పొలిమేర ఆదేశాల మేరకు సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవ.ఫాదర్ టి.ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలంలోని రేపాకగుమ్మ లో 700మందికి,కుక్కునూరు మండలంలోని గొమ్ముగూడెం గ్రామంలోని 250 మంది వరద బాధితులకు ఆహార పొట్లాలు అందజేశారు. వేలేరుపాడు తహసిల్దార్ చెన్నారావు కోరిన మీదట వరద బాధితులకు ఫాదర్ ఇమ్మానియేల్ బిషప్ జయరావు అనుమతితోఈసహాయకకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగాఫాదర్ఇమ్మానియేలు మాట్లాడుతూ ప్రజల కష్టకాలంలో ఉన్నప్పుడు సోషల్ సర్వీస్ సెంటర్ వెంటనే స్పందించి సహాయక కార్యక్రమాలు అమలు చేయడం,గత అనేక సంవత్సరాలుగా చేపట్టడం జరుగుతున్నదని,ఇటీవల రాజమహేంద్ర వరం, పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని గ్రామాలలో కూడా వరద సహాయక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇప్పుడు వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ప్రజలు వరదల వల్ల ఇబ్బందుల్లో ఉండడంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఏలూరు స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌జి.సుధాకర్,సోషల్‌సర్వీస్‌సెంటర్ కోఆర్డి నేటర్ డాక్టర్ ఎస్.కృపానందం,టి బాలస్వామి, ఈ.ఎస్. కాసు, రెండు మండలాలవీఆర్వోలు బి.రాంబాబు,ఎస్.కెనాగూర్ పాల్గొన్నారు.

# పొలం నీటి తగాదాలో వ్యక్తి దారుణహత్య



**పెదవేగి,మేజర్ న్యూస్:** ముంపునకు గురైన వరిపొలంలో నీటిని బయటకు పంపించే దగ్గర ఏర్పడిన వివాదం చిలికి చిలికి వ్యక్తి దారుణహత్యకు దారితీసింది. పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగి మండలం కూచింపూడికి చెందిన కలపాల ఏసు, అతని సమీప బంధువులైన రమేష్, మరికొందరికి గ్రామానికి ఆనుకుని వరి పొలాలు ఉన్నాయి. అన్నదమ్ముల పొలాలు కావడంతో వర్షం వచ్చిన సమయంలో ఒకరి పొలంనుంచి మరొకరి పొలంలోకి మురుగునీరు పారుతూ దిగువునకు పోతుంది. కాగా కలపాల ఏసు అనే వ్యక్తి పొలం మిగిలిన పొలాలకు పల్లపు ప్రాంతంలో ఉంటుంది. ఇటీవల కురిసిన వర్షాలతో పొలాలు నీటి ముంపునకు గురయ్యాయి. ముంపునీటిని దిగువునకు పంపించే విషయంలో ఏసుతో అతనికి సమీప బంధువులైన కలపాల రమేష్, అతని సోదరుడు అచ్చియ్యలు శుక్రవారంరాత్రి ఏడుగంటల సమయంలో ఇంటిదగ్గర ఘర్షణ పడ్డారు. పొలంలో అడ్డుగా వేసిన కట్టను తీసివేస్తానని రమేష్‌అతనిసోదరుడు అచ్చియ్యలు గ్రామానికి సమీపంలోనే ఉన్న పొలానికి వెళ్ళారు. దీనిపై ఆగ్రహంతో ఉన్న కలపాల ఏసు. అతని సోదరుడు అచ్చిరాజుకూడా వారి వెంటే బయలుదేరి వెళ్ళారు. అడ్డువేసిన కట్టను తొలగిస్తున్న అచ్చియ్యపై ఏసు కత్తితో దాడిచేశాడు తన తమ్ముడిని చంపేస్తున్నాడే ఆందోళనతో కలపాల ఏసుపై రమేష్ కత్తితో దాడిచేశాడు. ఈ దాడిలో కలపాల ఏసు (40) మెడపై తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న నూజివీడు డీఎస్పీ జి.లక్ష్మయ్య ఆదేశాలతో పెద్దవేగి సీఐ కె.శ్రీనివాస్కుమార్, ఎస రాజేంద్రప్రసాద్ లు సంఘటనా స్థలానికి చేరుకుని, గ్రామంలో ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండాబందోబస్తు ఏర్పాటుచేశారు.కేసునమోదుచేసి, మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

## మహిళల సంరక్షణె లక్ష్యంగా మిషన్ శక్తి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** మహిళల సంరక్షణ, అభివృద్ధి మిషన్ శక్తి కార్యక్రమం లక్ష్యమని పెదవేగి గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి అన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడుల నివారణకు సంబంధించి పెదవేగి అం గన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై లైంగిక దాడులు, హత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టడానికి అందరూ తమవంతు సహకారం అందిం చాలని ఆయన చెప్పారు. ప్రజలు మార్పు అనేది రావాలని, అప్పుడే సమాజంలో మహిళలకు రక్షణ అనేది కలుగుతుందని ఆయన వివరించారు. పెదవేగి సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ సీహెచ్. పార్వతి మాట్లాడుతూ కనీస వయస్సు రాకుండా వివాహం చేస్తే భవిష్యత్లో తల్లీబిడ్డలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.

## సానా రుద్రవరం గ్రామంలో దారుణం



**కలిదిండి,మేజర్‌న్యూస్:** కలిదిండి మండలం సానా రుద్రవరంలో వేప చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న. మైనింగ్ మాఫియాకి బలైన జనసేన కార్యకర్త.. విన్నకోట రామకృష్ణ.. అధికార పార్టీ నేతల వేధింపుల వల్లే నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు.. మృతుడు భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినది. అసలేం జరిగింది. ఆరోజు రాత్రి లారీలు సీజ్ చేయడానికి వెళ్లిన నాయకులెవరు? రామకృష్ణ ఆత్మహత్య చేసుకోవటానికి అసలు కారణాలు ఏమిటి! రామకృష్ణ ఆత్మహత్య చేసుకోవటంలో వివిధ కోణాల్లో వెలుగు చూడాల్సి ఉంది.. ఈ నేపథ్యంలో మృతుడు బాడీని కైకలూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు హై డ్రామా జరిగింది అసలు ఏం జరుగుతుంది అన్నది తేడాల్సి ఉంది. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, బంధువులు హాస్పటల్ ఎదురుగా ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేర దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 10 సం.ల కారాగార శిక్ష,జరిమానా

- మహిళా కోర్టు ఐదవ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి సంచలన తీర్పు

**ఏలూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణ పోలీసు స్టేషనులో 2021లో నమోదైన అత్యాచారం కేసులో నిందితుడైన రుస్తుంబాద గ్రామానికి చెందిన మిసారపు అశోక్ తండ్రి భాస్కరరావు అనే అతనికి ఏలూరు మహిళా కోర్టు 5వ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి 10 సం.లు కారాగార శిక్ష, రూ.5వేలు జరిమానావిధిస్తూశుక్రవారంసాయంత్రం తీర్పుచెప్పారు. ఆ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు వివరాలు తెలిపారు. నర్సాపురం పట్టణం రుస్తుంబాద ప్రాంతానికి చెందిననిందితుడుమిసారపు అశోక్ తండ్రి భాస్కరరావు అనే వ్యక్తి నర్సాపురం అరుంధతి పేటకు చెందిన ఒక ఆమెను ప్రేమించి పెళ్ళి చేసుకుంటాననినమ్మించిఆమె ఇష్టానికి వ్యతిరేకంగా శారీరకంగా పలుమార్లు అత్యాచారానికి పాల్పడి గర్భవతిని చేశాడు. తరువాత ఆమెను పెండ్లి చేసుకోవడానికి నిరాకరించి మోసం చేశాడు. ఆమె తల్లిదండ్రులు ద్వారా పెద్దల్లో పెట్టి అడిగించినా ఒప్పుకోలేదు. దానిపై ఆ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో నర్సాపురం పట్టణ పోలీసు స్టేషనులో 2021 ఫిబ్రవరి 1వ తేదీన అప్పటి ఎస్ఐ ఆర్.మల్లికార్జున రెడ్డి కేసు నమోదు చేయగా, అప్పటి నర్సాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్లి బి.కృష్ణ కుమార్,జి.శ్రీనివాస యాదవ్ లు దర్యాప్తు చేపట్టి, నిందితుడినిఅరెస్టుచేసి రిమాండుకు తరలించారు. కోర్టులో బాధితురాలు ఆమె తరపునసాక్షులనుఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు ప్రవేశ పెట్టి వాదనలను త్వరతగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టారు.


# పోలీసుల అదుపులో అత్యాచార నిందితుడు : జిల్లా ఎస్‌పి



**ఏలూరు,మేజర్ న్యూస్:** కుక్కునూరు మండలంలో ఈ నెల 25వ తేదీ సాయంత్రం ముద్దాయిమడకం వెంకటేష్ వయసు 24 సంవత్సరములు అనే యువకుడిని ఆత్యాచర ఘటన కేసులో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు శుక్రవారం ఒక ప్రకటనలోజిల్లాఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ తెలిపారు.తనకు బంధువు,అదేగ్రామానికిచెందినటువంటి 7సంవత్సరాల వయసు గల బాధిత బాలికని,ఇంకో బాలికని,తోటి పిల్లలతో ఆడుకుంటూ ఉండగా,పునుగులు కొని పెడతానని ఇద్దరు పిల్లలని తన ట్రాక్టర్ పైకి ఎంచుకొని తీసుకొని వెళ్లాడని,చూసినవారిని అడగగా పిల్లల్ని గోదావరి గట్టుమీద తిప్పుతానని చెప్పి తీసుకుని వెళ్లాడని,ఇద్దరు పిల్లలను నిర్జన ప్రదేశమునకు తీసుకుని వెళ్లి,బాధిత బాలికపై అత్యాచారం చేశాడని, తరువాత పిల్లలను తీసుకొని వచ్చి గ్రామంలో వదిలి పెట్టాడనివివరించారు.తర్వాత బాధిత బాలిక తన తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పగా, వారు వివరాలు తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు పై ఫోక్సో చట్టంలోని కఠిన సెక్షన్ల కిందకేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. వెంటనే బాధిత బాలికను వైద్యంనిమిత్తంజంగారెడ్డిగూడెంప్రభుత్వఆసుపత్రికి తరలించడం జరిగింది. పోలీసులు వేగంగా స్పందించి కేసు నమోదు చేసిన వెంటనే ముద్దాయిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి ఏమైనా చర్యలకు పాల్పడే ఎవరిమీదైనా అత్యంత కఠినమైన ఫోక్సో సెక్షన్ కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బాధిత బాలికకు ప్రభుత్వం తరపున సహాయం అందించబడుతుందని జిల్లా ఎస్‌పి తెలిపారు.

# అత్యాచార ఘటనలో బాలికకు కలెక్టర్ పరామర్శ

- చిన్నారికి వైద్య పరీక్షలు
- పోక్సో చట్టం కింద నిందితునిపై కేసు




**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** కుక్కునూరు మండలానికి చెందిన చిన్నారిపై అత్యాచార ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని శుక్రవారం జిల్లా కలెక్టర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోతననుకలిసిన పాత్రికేయులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లా డుతూ జరిగిన సంఘటనపై పోక్సోచట్టం కింద విచారణ జరుపుతున్నా మని, చిన్నారికి వైద్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. వైద్య పరీక్షలు, విచారణ అనంతరం నేరం రుజువైతే నేరానికి పాల్పడిన వ్యక్తిపై కఠినంగాశిక్ష పడేలాచర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి పోక్సో చట్టం కింద సహాయం అందిస్తామన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శనివారం, 27 జూలై 2024


## వరద బాధితులకు నిత్యావసరాలు, కాయగూరలు పంపిణీ



**వేలేరుపాడు,మేజర్ న్యూస్:** వరద ముంపునకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని కుటుంబాలకు జిల్లా యంత్రాంగం నిత్యావసర సరుకులు, కాయగూరలను పంపిణీ చేసింది.జిల్లా పౌరసరఫరాలఅధికారి ఆర్.ఎస్.సత్యనారాయణరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాబ్జి,డ్వామా పీడీ పి. రాము, సిబ్బంది కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని తోటకూరగొమ్ము, దాచారం ఆర్అండ్ఆర్ కాలనీ,మ(ద్రి)పాడు ఆర్అండ్ఆర్ కాలనీ, కౌడిన్యముక్తి , తదితర గ్రామాలలోని ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రతీ కుటుంబానికి 5 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, అర కేజీ వంటనూనె, 5 రకాల కాయగూరలు వరద బాధిత కుటుంబాలకు అందజేశారు. వరద సహాయక చర్యలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటె తమకు తెలియజేయాలని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు ఆయా గ్రామాల ప్రజలకు తెలియజేసారు.

## కార్గిల్ వీర జవాన్లుకు ఘన నివాళులు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** నేడు కార్గిల్ విజయ్ దివస్ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పేరిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీర జవాన్లు కుఘనంగా నివాళులు అర్పించారు. పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడుల్లో అశువులబూసిన వీర జవాన్లు ఆత్మశాంతికై మౌనం పాటించాలని ఆ త్యాగధనుల కుటుంబలకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈకార్యక్రమంలో పేరిచర్ల ఫౌండేషన్ ఆర్ అండ్ బి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

**- చంద్రబాబు,పవన్ చిత్ర పటాలకు పాలాభిషేకం**



**నర్సాపురం,మేజర్న్యూస్ :** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్,కొల్లు రవీంద్రల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో జగన్ మెహన్ రెడ్డి అడ్డగోలుగా, సాంప్రదాయ మత్స్యకారుల జీవన విధానాన్ని ఛిద్రం చేసేలా తీసుకువచ్చిన జి.ఒ 217 ను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాంప్రదాయ మత్స్యకారుల పొట్ట కొట్టి, బడా బాబుల కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూరేలా జగన్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన ఈ చీకటి జి.ఒను,రద్దు చేస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లు ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించారని,ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకొన్నారని అన్నారు.ఈ జి.ఒ రద్దుకు సహకరించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు,జక్కం శ్రీమన్నారాయణ, తిరుమానిశశిదేవి,కొల్లాటిబాలకృష్ణ, పెదసింగు నాగేశ్వరరావు, కొల్లాటి రాజు,మల్లాడి మూర్తి, బర్రె మురళీ, బస్వాని నాగమణి,కొప్పాడ సత్యనారాయణ, నాగేశ్వరరావు, సంగాని రాజు,మల్లాడిబాలు,కొప్పాడ అనంత,నాట్రనరేష్,తాడిభువన తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక,రాజకీయ, సామాజిక స్వావలంబన సాధించాలి




భీమడోలు,మేజర్న్యూస్: దేశాభివృద్ధిలో కీలక పాత్ర వహించే మహిళలు ఆర్థిక,రాజకీయ, సామాజిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేయాలని భీమడోలు కు చెందిన ప్రముఖ మహిళా న్యాయవాది టి.రాణి కోరారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా సాధికారికత అంశంపై వందరోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన సదస్సులో భాగంగా గుండుగొలను హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం బేటీకోపడావో- బేటికో బచావో అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్త బి. రాజా మణి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఐసిడిఎస్భీమడోలు ప్రాజెక్ట్‌కు చెందినపర్యవేక్షకులు షహనాజ్ బేగం, కవిత,నూర్జహాన్ బేగం పర్యవేక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా న్యాయవాది రాణి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న పాఠశాల విద్యార్థినులు ప్రభుత్వం మహిళల రక్షణకు ప్రత్యేకించిన చట్టాల గురించి అవగాహన కల్పించుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ మహిళలు తమకు ఆసక్తి గల వివిధ అంశాలలో ప్రభుత్వం అందించే సహాయ సహకారాలతో నైపుణ్యత సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్త బి రాజమణి మాట్లాడుతూ లింగ వివక్ష, బాలిక విద్య ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ పరిరక్షణ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో స్టీలు బెంచీలు ఏర్పాటు



పెనుగొండ,మేజర్న్యూస్: దాన గుణము కలిగిన ప్రతీ ఒక్కరికి భగవంతుడి దీవెనలు ఉంటాయాని మానవత మండల అధ్యక్షులు డాక్టర్ నల్లమిల్లి విజయరాజు అన్నారు.పెనుగొండ మానవత స్వచ్ఛంద సేవా సంస్థఆధ్వర్యంలోస్థానికసి.హెచ్.సి.లో నూతనముగా నిర్మించబడిన ఓ.పి. బ్లాక్ నందు స్టీలు బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఆయనదాతలనుఅభినందించారు.ఈ కార్యక్రమములో మానవత జిల్లా సభ్యులు కర్రి నరేంద్రరెడ్డి, టి.వి.కె.రంగారెడ్డి (దొరబాబు),సెక్రటరీషేక్‌మస్తాన్, ట్రెజరర్ యలమర్తి నరసింహారావు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలుడాక్టర్ దీపిక,తానేటి జమిమా తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘానికి ఏకగ్రీవ ఎన్నిక





**నరసాపురం,మేజర్న్యూస్:** నరసాపురం బార్ అసోసియేషన్ కు కోశాధికారిగా పూరెల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొతపల్లి రమేష్, సహాయ కార్యదర్శిగాకురెళ్ళసోమశేఖర్ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఓసూరి జ్యోతి మాంగళ్య, కుంచే దుర్గా భవాని, కె.ఎల్.ఎస్.ఎస్.నాగశిరీష,కురెళ్ళఅన్నపూర్ణలుఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నల్లి మెల్లి జోసెఫ్ తెలిపారు.

## ఆర్య వైశ్య ప్రముఖులు నారాయణరావు మృతి



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** అగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి గోపాల్ కృష్ణ తండ్రి,ఆర్య వైశ్య ప్రముఖులు, వ్యాపా రవేత్త మడుపల్లి నారాయణరావు శుక్రవారం ఉదయం మృతి చెందారు. రాజకీయ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు గోపాల్ను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విశ్వబ్రాహ్మణులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**- 11న జరిగే వార్షికోత్సవ ఆహ్వాన పత్రంవిడుదల చేసిన నేతలు**



**ఏలూరు,మేజర్న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వస్త్రోత్పత్తిలో ప్రత్యేక నైపుణ్యం కలిగినవిశ్వబ్రాహ్మణులు పారిశ్రామిక వేత్తలు గాఎదగాలని విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి అప్పలభక్తులశివకేశవ రావు పేర్కొన్నారు.శుక్రవారంస్థానికవీరబ్రహ్మేంద్రస్వామిఆలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారుల సంక్షేమ సంఘ 9వవార్షికోత్సవ ఆహ్వానపత్రికనుసంఘనేతలతోకలశి ఆవిష్కరించా రు. ఆగష్టు11వతేదిన సా.4గం.కు స్థానికఫైర్ స్టేషన్ వద్ద గల రెవెన్యూ భవన్‌లో సంఘవార్షికోత్సవంనిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి లంకలపల్లిజగదీష్ తెలిపారు. ఈకార్యక్రమంలో మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించి ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. అలాగేసంఘ ప్రముఖులు కార్పెంటర్స్ సంఘరాష్ట్ర నాయకులు వేములదుర్గాప్రసాద్,స్వర్ణకరసంఘ సీనియర్ నాయకు లు చిట్టూరి ఉమామహేశ్వరరావులను ఘనంగ సన్మానించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానకి ముఖ్య అతిధులుగా ఏలూరు ఎంపిపుట్టామహేష్ కుమార్ ఎంఎల్ఏ బడేటిచంటిలు.కూటమి నేతలుతపనాచౌదరి ,రెడ్డి అప్పలనాయుడులను గౌరవతిధులుగా ఆహ్వానిస్తున్నట్లు శివశ్రీ తెలిపారు.ఈకార్యక్రమంలో శ్రీవిశ్వబ్రాహ్మణసంఘ అధ్యక్షులు సింహాద్రి భృంగాచార్యులు, కార్యదర్శి మానేపల్లి నాగేశ్వరరావు, కార్పెంటర్స్ యూనియన్‌రాష్ట్రఉపాధ్యక్షులువేములదుర్గాప్రసాద్, ఉద్యోగ వ్యాపారులసంక్షేమసంఘ నాయకులుకోడూరి రామకృష్ణ, గొల్లపల్లి సుధాకర్,వేములదుర్గాప్రసాద్, గొల్లపల్లి కామేశ్వరరావు, సింహాద్రి భృంగాచార్యులు, పొట్నూరు శివరావు, కొక్కొండ నాగేశ్వరరావు,ముంగండశ్రీనివాసరరావుశర్మ,ముసినాడ సోమశేఖర్, మానేపల్లి నాగేశ్వరరావు, కోడూరిరామకృష్ణ.తదితరులుపాల్గొన్నారు.

# డిపిఆర్‌టియు ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ




**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** డిపిఆర్‌టియు ఆగిరిపల్లి మండల శాఖ ఆర్థిక సౌజన్యంతో మండలకేంద్రమైనఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ మరియు ఆగిరిపల్లి హైస్కూల్లోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డిపిఆర్‌టియు ఆగిరిపల్లి మండల ప్రధాన కార్యదర్శి కోలంటి వంశీ వశిష్ట అధ్యక్షత వహించగా,ముఖ్యఅతిథిగాపాల్గొన్న మండలపరిషత్ అభివృద్ధి అధికారి పి శ్యామ్యూల్ మాట్లాడుతూ ఈ కొండ ప్రాంతంలో,అటవీ ప్రాంతంలో చెట్లు విరివిగా పెరిగటంతో మనం సంతోషంగా ఉన్నాం,కానీ చాలావరకు డెల్టా ఏరియాలో అసలు చెట్లు పెరగక, నీడ కూడా లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారన్నారు.మండల విద్యాశాఖ అధికారులు సర్వేశ్వరరావు,ఆనంద్ కుమార్లు అభినందనలుతెలిపారు. ఆగిరిపల్లి హైస్కూల్ హెచ్ఎం పుష్పలత తమ సందేశాన్ని అందించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు మొక్కలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌టియు మండల గౌరవ అధ్యక్షులు బి వివిఎస్ లక్ష్మి , అధ్యక్షులు జి.నాగరాజు, జిల్లా మహిళా కార్యదర్శి జి నాగలక్ష్మి, యాలాద్రి,కె.రవికుమార్ ,అనురాధ కలివుల్లా, ప్రభాకర్,కే రాణి, దేవిడ్ రాజు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల్లో వున్న ఆంధ్రను కేంద్రం ఆదుకోవాలి




**పెంటపాడు,మేజర్న్యూస్:** పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద పెంటపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సమావేశాన్నిలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ చిర్ల పుల్లారెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు నాయకులు బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్ బడ్జెట్లో 48 లక్షల 20వేల 512 కోట్లు కేంద్ర బడ్జెట్లో 2024 25 సంవత్సరానికి ప్రకటించారు. ఈ బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని, రాష్ట్ర విభజన సందర్భంలో అనేక అంశాలు పొందుపరిచారని రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనకబడి జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ రాజధాని నిర్మాణానికి నిధులు పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం నిర్మించాలని కోరారు.రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు రూపాయలు అప్పుగా ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పలేదని పోలవరం నిర్వాసితులు గురించి ప్రస్తావించలేదని వారు తెలిపారు.ఈకార్యక్రమంలోపెనగంటిదుర్గాపి వెంకటేశ్వరరావు ,కారక వెంకట్రావు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా పూజా, సేవా కార్యక్రమాలలో టిడిపి నేత శ్రీధర్





తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: గొర్రెల శ్రీధర్ జన్మదినం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తాడేపల్లిగూడెంలోని ప్రతి వార్డులోను సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వదుర్గేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహిస్తారు.17 వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం, ప్రాథమిక పాఠశాల నందు కేక్ కటింగ్ పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు విద్యా సామాగ్రి పంపిణీ, చర్చ్‌లో డేవిడ్ చే ప్రార్ధనలు, 15 వ వార్డు బిలాల్ మసీదులో బియ్యం పంపిణీ, మెకానిక్ యూనియన్ఆధ్వర్యంలో, మారుతి స్వామీ ఆలయంలో, కనక మహాలక్ష్మి ఆలయంలో గాయత్రీ దేవి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం కేక్ కటింగ్‌చేశారు.డ్రైవర్స్‌కి యూనిఫామ్,ఏరియా హాస్పిటల్ నందు పేషెంట్లకు, బ్రెడ్,ఫ్రూట్స్ పంపిణీ,పడాల వృద్దుల ఆశ్రమంలో అన్నదానం, వృద్దులకు దుప్పట్లు పంపిణీ పట్టణంలో ప్రతి పాఠశాలలో విద్యాసామాగ్రి పంపిణీ, చర్చిల్లో మసీదుల్లో ప్రత్యేక పూజారి కార్యక్రమాలు, వృద్ధాశ్రమాల్లోఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు వివిధ సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 3ఎఫ్ స్వాభిమాన్ ఫౌండేషన్ వారి వితరణ

**గోయంకా కళాశాలకు రూ.5 లక్షలు విలువ చేసే కంప్యూటర్లు అందజేత**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలోని గోయంక డిగ్రీ కళాశాలలో ఉన్న లాబ్‌కు 3ఎఫ్ స్వాభిమాన్ ఫౌండేషన్ ద్వారా ఐదు లక్షలు వ్యయం చేసే 10 కంప్యూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా 3ఎఫ్ స్వాభిమాన్ ఫౌండేషన్ డైరెక్టర్ సీమ గొయంకను కళాశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

తొలుత ఆమె కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం కళాశాలలో 3ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆమె ప్రారంభించారు. విద్యార్థులకు ఎంతో ఉదారంగా ల్యాబ్‌లో కంప్యూటర్ లు ఉచితంగా పంపిణీ చేసిన 3ఎఫ్ స్వాభిమాన్ ఫౌండేషన్ వారికి డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 3ఎఫ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి,ఏడీజెఒ వేమల శ్రీనివాస్,ఫౌండేషన్ సిబ్బంది, గోయంక కళాశాల ల్యాబ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఇందిరమ్మ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధంలో పోరాడిన డేవిడ్ రాజుకు ఘన సన్మానం



కైకలూరు,మేజర్ న్యూస్: కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఘన సన్మానం.. దేశ రక్షణ కోసం భారత్,పాకిస్తాన్ మధ్య1999 మే నెల నుండి దాదాపుగా రెండు నెలల పైచిలుకు కార్గిల్ యుద్ధం నిర్విరామంగా జరిగింది. ఈ నేపథ్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా కలిదిండి మండలం ఆరు తెగల పాడు ప్రభుత్వ పాఠశాలలో డేవిడ్ రాజుకు ఘన సన్మానం నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొని విజయం సాధించటంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన జంగం డేవిడ్ రాజ్ ఘనంగా సత్కరించారు. అనంతరం డేవిడ్ రాజ్ మాట్లాడుతూ యుద్ధంలో పాల్గొనే అవకాశం అందరికీ దొరకదు, కానీ విజయ్ దివాస్ అంటే కార్గిల్ యుద్ధంలో పాల్గొనే అవకాశం నాకు దొరకటం చాలా అదృష్టమని అన్నారు. మీ ముందు నిలబడి ఉన్నానంటే మా తల్లిదండ్రులు ఆశీస్సులు గురువులు దీవెనలు, ఆ దేవుని దయ వల్ల నిలబడి మీ అందరికీ తెలియ జేయగలిగినాను అన్నారు. అనంతరం కైకలూరు జాగృతి హై స్కూల్‌లో కరస్పాండెంట్ పి జయకుమార్, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ సిబ్బంది విద్యార్థులు కలిసి డేవిడ్‌రాజుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జక్కుల విజయకుమార్,ఏడిబి బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు నివాళులు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** 25 సంవత్సరాల క్రితం భారత భూభాగం కార్గిల్ ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన దహనకాండలో ఎంతోమంది జవాన్లు అమరులయ్యారు. వారి త్యాగాలు ఫలితంగా ఆ కార్గిల్ ప్రాంతాన్ని సగౌరంగా అప్పటి ప్రధానిఅటల్ బిహారి వాజ్పేయి నాయకత్వంలో సమర్ధంగా ఎదుర్కొని మన ప్రాంతాన్ని రక్షించుకోవడం జరిగింది. శుక్రవారం నరసాపురం పట్టణంలో వలందల రేవు వద్ద గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద వారికిబిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాము, కంచర్ల నాగేశ్వరరావు, మోచర్ల సత్య కృష్ణ ,అగ్నిహోత్రం రవికిరణ్ రావూరి ప్రసాద్ , వనమాల శ్రీనివాస్ ,కొమ్ము వెంకట్రావు వరద రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## 28న కేంద్ర,రాష్ట్ర మంత్రులకు సన్మానం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఈనెల 28న పాలకొల్లు చాంబర్స్ ఆధ్వర్యంలో మంత్రులకు ఘన సన్మానం ఏర్పాటు చేసినట్లు చాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు చెప్పారు. శుక్రవారం చాంబర్స్ బిల్డింగ్‌లో మీడియా సమావేశంలో వివరాలు చెప్పారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు లను చాంబర్ తరపున ఘనంగా సన్మానిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఛాంబర్ తరపున మంత్రులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు చెప్పారు. పాలకొల్లు చాంబర్ ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి దేవరపు లక్ష్మి నారాయణ, కొమ్ముల మురళీకృష్ణ,కె.వి. సీతారాం యలమర్తి శ్రీ రంగనాయకులు, కటారి నాగేంద్ర కుమార్, రాపాక ప్రవీణ్, పాల్గొన్నారు.

## బాలికల హక్కులు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత



**పెనుగొండ,మేజర్న్యూస్:** బాలికల హక్కులు కాపాడడంలో ప్రతీ ఒక్కరు బాధ్యత వహించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రుతు కుమారి అన్నారు.మిషన్ శక్తి 100 రోజులు కార్యక్రమంలో భాగంగా సిద్ధాంతం అరుంధతి పేటలో గల ప్రజలకు మహిళలు,బాలికల హక్కులు,చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి



**భీమడోలు,మేజర్ న్యూస్:** యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని, చట్టాన్ని గౌరవిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎక్సైజ్ శాఖ భీమడోలు సి.ఐ గిరిజా కుమారి కోరారు. భీమడోలులోని శ్రీ మాధురి జూనియర్ కళాశాల బాలికల ప్రత్యేక క్యాంపస్‌లో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఇంచార్జి ప్రిన్సిపాల్ పి.బాలు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ సి.ఐ కార్గిల్ యుద్ధం పూర్వపరాలు, భారత సైన్యం సాధించిన విజయం,భారతదేశ ప్రతిష్టను కాపాడిన వైనం,ఇతర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్,కేసరి,ఇతర ప్రముఖులు హాజరయ్యారు.